PRGI NO: TGTEL/26/A1984

విజన్ ప్రభ

VISION PRABHA

తెలుగు దినపత్రిక

Published from . హైదరాబాద్..నల్గొండ. సూర్యపేట. రంగారెడ్డి. విజయవాడ. గుంటూరు.

శుక్రవారం మే 15, 2026 | ఎడిటర్. తూనం.వెంకటేశ్వర రావు. | సంపుటి:1 సంచిక:49 | పేజీలు 4 | వెల-2

TGTEL/26/A1984 VISION PRABHA
విజన్ ప్రభ
తెలుగు దినపత్రిక
విజన్ ప్రభ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను
• ప్రాంతీయ వార్తలపై పట్టు మరియు ఆసక్తి ఉన్నవారికి ప్రాధాన్యత
• అనుభవం ఉన్నవారికి మెరుగైన అవకాశం
కావలసిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు:
98661 88619
96030 44841
నియమనిబంధనలు వర్తిస్తాయి

మూడో దశ ఎస్ఐఆర్..

ఏపీ, తెలంగాణలో ఎప్పుడంటే..?

మిగతా 2లో

ఎన్నికల అనంతరం హింసపై విచారణ..

నల్లకోటులో హైకోర్టుకు మమత

మిగతా 2లో

మెట్రోలో ప్రయాణించిన ఉబర్ సీఈఓ..

అద్భుతం అంటూ ప్రశంసలు

ఉబర్ సీఈఓ దారా ఖోస్రోషాహి ఇటీవల భారత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన దిల్లీ మెట్రోలో ప్రయాణించారు. ఈ మెట్రో ప్రయాణం అద్భుతంగా ఉందంటూ ఆయన ఓ వీడియోను పంచుకున్నారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్ అవుతోంది.

మిగతా 2లో

సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకం

- తొలిసారిగా భారీ డంపర్లను నడపనున్న మహిళా కార్మికులు
- మహిళా శక్తికి ప్రాధాన్యం ఇవ్వాలన్న ఆదేశంపై స్పందించిన సింగరేణి
- వివిధ క్లిష్టతర బాధ్యతల నిర్వహణపై మహిళలకు అవకాశాలు
- హెవీ మోటార్ వెహికిల్ శిక్షణను పూర్తి చేసిన 13 మంది మహిళా ఉద్యోగులు

"మహిళా శక్తికి గుర్తింపు ఇవ్వడం అన్ని రంగాల్లో ఎంతో అవసరం. మా ప్రభుత్వం లక్ష్యం అదే."

దేశంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (గ్రాజువా) మహిళా సాధికారతలో కీలక ముందడుగు వేసింది. ఇప్పటివరకు పురుషులే నిర్వహించిన భారీ డంపర్ నిర్వాహణ బాధ్యతలను మహిళలకు అప్పగిస్తూ చరిత్ర సృష్టించింది.

మహిళా శక్తికి గుర్తింపు

తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు సింగరేణి ఈ కీలక నిర్ణయం తీసుకుంది. మహిళా కార్మికుల నైపుణ్యాన్ని గుర్తిస్తూ వారికి భారీ వాహనాల నిర్వహణలో అవకాశాలు కల్పిస్తోంది.

సురక్షితంగా.. సమర్థంగా..

మహిళా డంపర్ ఆపరేటర్లకు అత్యాధునిక భద్రతా పరిజ్ఞానం, ప్రత్యేక మార్గదర్శకాలు అందించబడ్డాయి.

మహిళలకు విస్తృత అవకాశాలు

- భారీ డంపర్ నిర్వహణలో మహిళలకు శిక్షణ
- క్లిష్టతర, సాంకేతిక బాధ్యతల నిర్వహణకు అవకాశం
- మహిళా కార్మికుల భాగస్వామ్యంతో సంస్థలో వైవిధ్యం
- ఆధునిక శిక్షణ, సురక్షిత వాతావరణంలో మహిళలకు మెరుగైన అవకాశాలు

13 మంది మహిళా ఉద్యోగులు శిక్షణ పూర్తి

సింగరేణి నిర్వహించిన హెవీ మోటార్ వెహికిల్ శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన 13 మంది మహిళా ఉద్యోగులు భారీ డంపర్లను నడపడానికి సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా సంస్థ అధికారులు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

"సింగరేణిలో మహిళల భాగస్వామ్యం పెరగడం మా సంస్థకు గర్వకారణం. వారి నైపుణ్యం, కృషి సంస్థ విజయానికి మరింత బలం ఇస్తుంది" అని సింగరేణి యాజమాన్యం పేర్కొంది.

మహిళా శక్తి.. సింగరేణి భవిష్యత్తు | సమానత్వం • సాధికారత • అభివృద్ధి | సింగరేణి.. దేశానికి శక్తి

చదువుతోనే సమాజంలో మార్పు: మంత్రి జూపల్లి కృష్ణారావు

వనపర్తి పట్టణం: చదువుతోనే సమాజంలో మార్పు వస్తుందని, ప్రతి ఇల్లు ఓ గ్రంథాలయం కావాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంపై నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తు భవనాన్ని ఎమ్మెల్యే మేఘారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి మంత్రి ప్రారంభించారు. సాంస్కృతిక శాఖ ద్వారా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో పుస్తక కేంద్రం ఏర్పాటు చేసి రూ.10 లక్షల విలువైన పుస్తకాలు కొనుగోలు చేస్తానని మంత్రి జూపల్లి తెలిపారు.

తితిదే ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.1.51 కోట్ల విరాళం

2లో..

కెటిఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషన్ భేటీ

కీలక అంశాలపై ఇరు నేతల చర్చలు

మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుని భారతదేశంలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ కలిశారు. నందినగర్ నివాసంలో జరిగిన ఉన్నత స్థాయి భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీతో సమావేశం అయ్యారు. పరస్పర ప్రయోజనాలు, వ్యూహాత్మక అంశాలపై విస్తృతంగా చర్చించారు.

2లో..

చివరిగింజ వరకు కొంటాం

రూతులకు మంత్రి ఉత్తమ్ హామీ

పొంగులేటితో కలసి పాలేరు ధాన్యం కనుగోళ్లు పరిశీలన

2లో..

వాహనశ్రేణి కుదించుకోవాలని

మంత్రి లోకేశ్ నిర్ణయం

- వాహనశ్రేణి కుదించుకోవాలని మంత్రి లోకేశ్ నిర్ణయం
- కాన్వాయ్‌ను సగానికి తగ్గించాలని భద్రతా సిబ్బందికి ఆదేశాలు
- ఇకపై లోకేశ్ కాన్వాయ్ రెండు వాహనాలకే పరిమితం
- జడ్ కేటగిరి భద్రత ఉన్నప్పటికీ సరళతకు ప్రాధాన్యం
- సీఎం క్యాంపు కార్యాలయంలో అల్పాహార విందుకు మంత్రుల హాజరు
- పలువురు మంత్రులు ఒక్కో వాహనంలోనే కార్యక్రమానికి చేరిక

2లో..

తీవ్ర విషాదం...

పెళ్లిదండలతోనే నవ వధువు మృతి..

పెళ్లి సందడితో కళకళలాడిన ఆ కుటుంబాల్లో ఒక్కసారిగా తీవ్ర విషాదం నెలకొంది.

2లో..

సంపాదకీయం

మారిన రాజకీయం.. ప్రమాదంలో ప్రజాస్వామ్యం

ఇరవయ్యవ శతాబ్దం మొదటి ఐదు దశాబ్దాలు రెండు ప్రపంచ యుద్ధాలు, వలస పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం జరిగిన ఉద్యమాలు చరిత్రను చాలా మలుపులు తిప్పాయి. మన దేశం కూడా ఆ చరిత్రలో భాగమే. గత ఎనిమిది దశాబ్దాలుగా భారతదేశంలో రాజ్యాంగం ఆధారిత ప్రజాస్వామ్య వ్యవస్థ అమలులో ఉంది. స్వాతంత్ర్యోద్యమ నేపథ్యంలో వచ్చిన కొన్ని నవలల్లో మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది అని భావోద్వేగంతో ఒక మధ్యతరగతి ఒక పేదవాడికి చెపితే, "అయితే ఏమవుతుంది?" అని అమాయకంగా అడగడం మనోహర్ మలగాంకర్ తన 'బెండ్ ఇన్ గాంజెస్' అనే నవలలో రాశాడు. మన ప్రాంతంలో చాలా చర్చకు వచ్చిన కన్యాశుల్కంలోని జట్కావాడు... "భారతదేశానికి స్వాతంత్ర్యం రాబోతున్నది" అని గిరీశం అంటే-- "మన ఊరిలోని హెడ్ కానిస్టేబుల్ మారతాడా?" అన్న ప్రశ్న చాలా దూరదృష్టితో రాసిందే. సంభాషణ చాలా సాధారణమైనదిగా కనిపించినా బలప్రయోగం లేని ఒక రాజ్యం వస్తుందా అన్న పేదవాడి ప్రశ్న అప్పటికంటే ఇప్పుడు ఎక్కువ రెలవెంట్ అనిపిస్తుంది. ప్రజాస్వామ్యం అంటే రాజ్య బలప్రయోగం మీద నియంత్రణ.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం చాలా ఆటుపోట్లకు గురయ్యింది. చాలా మూడవ ప్రపంచ దేశాలలో ఈ మాత్రం ప్రజాస్వామ్యం కొద్దికాలమైనా నిలువలేకపోయింది. చాలా దేశాలు నియంతృత్వంలోకి, సైనిక పాలనలోకి వెళ్లిపోయాయి. మన దేశంలో ప్రజాస్వామ్యం కొనసాగడానికి ఒక సమగ్రమైన రాజ్యాంగం తోడ్పడింది. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలకమైన పాత్ర నిర్వహించాడనే కీర్తి ఆయనకు దక్కింది. రాజ్యాంగం మీద దాడి పెరిగిన కొద్దీ అంబేద్కర్‌ను మననం చేసుకోవడం పెరుగుతున్నది. ఈ రాజ్యాంగంలోని ప్రాపంచిక దృక్పథం పెట్టుబడిదారీ ఆర్థిక నమూనాని ఒకవైపు అంగీకరిస్తూనే సోషలిస్టు సమాజ నిర్మాణం జరగాలని ఒక మధ్యేమార్గ ప్రయోగాన్ని వాగ్దానం చేసింది. ధనిక వర్గాలకి పెట్టుబడిదారీ పంథా, పేద వర్గాలకు సోషలిస్టు వ్యవస్థ అన్న ఒక మార్గం వేసే ప్రయత్నం చేసింది. దేశం ఎనిమిది దశాబ్దాలుగా ఒక చిక్కు మార్గంలోనే చిక్కుకుంది.

ఏ ప్రజాస్వామ్య వ్యవస్థ అయినా పేదల ప్రస్తావన లేకుండా, అసమానతల తగ్గింపు, అందరికీ అవకాశాలు, మనుషులంతా సమానమే అన్న భావన లేకుండా నిలువడం కష్టం. అందరూ సమానమే అన్న భావనను డా. అంబేద్కర్ చాలా దూరదృష్టితో, ఎన్నికలలో రాజకీయంగా మనం సమానత్వాన్ని కల్పించాం. ఒక మనిషి, ఒక ఓటు, ఒకే విలువ. ఈ సమానత్వం ఆర్థిక, సామాజిక సమానత్వాన్ని సాధించకపోతే మనం ఎంతో కష్టపడి నిర్మించుకున్న ప్రజాస్వామ్య సౌధాన్ని ప్రజలు బద్దలుకొడతారు అని హెచ్చరిక చేశాడు. కానీ విచిత్రంగా సామాన్య ప్రజలు రాజ్యాంగాన్ని స్వంతం చేసుకుంటున్నారు, పాలకులు రాజ్యాంగం మీద దాడి చేస్తున్నారు.

ఎన్నికల రాజకీయాలలో రాజ్యాంగం కల్పించిన సమానత్వం డా. అంబేద్కర్ ఆశించిన సమానత్వ దిశలో కాక సమాజంలోని తీవ్ర అసమానతలు ఎన్నికలను నిర్దేశించడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గత ఎనిమిది దశాబ్దాలలో మొదటి రెండు దశాబ్దాలలో సోషలిస్టు నమూనా లాంటి వ్యవస్థ అన్న భావజాలం ప్రచారంలో ఉండేది. కానీ క్రమక్రమంగా పెట్టుబడిదారీ వ్యవస్థ బలపడుతూ వచ్చింది. ఇందిరాగాంధీ నాయకత్వంలో ఈ వైరుధ్యం కొంత స్పష్టత పొంది సమాజంలోని అసంతృప్తి విభిన్న ఉద్యమాలకు దారితీసింది. ఈ అసంతృప్తిని గ్రహించిన ఇందిరాగాంధీ పేదరికాన్ని రాజకీయాలలో ఒక ప్రధాన అంశంగా ముందుకు తీసుకురావడంతో ఎన్నికలలో పెద్ద ఎత్తున ఓట్లను సమీకరించుకోగలిగారు. ఆమె భావజాలం వల్ల ధనిక వర్గాల సమీకరణ బలపడడం, పేద వర్గాల ఆకాంక్షలు పెరగడం వల్ల వైరుధ్యాలు తీవ్రతరం కావడంతో సంక్షోభంలో చిక్కుకున్న ఇందిరాగాంధీ... రాజ్యాంగంలో ప్రజలకు కల్పించిన ప్రాథమిక హక్కులను రద్దు చేసి, అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. భారతదేశంలోని 'రాజ్యాంగ ప్రజాస్వామ్యం' (కాన్‌స్టిట్యూషనల్ డెమోక్రసీ) ఎంత బలహీనంగా ఉందో ఒక్కసారి బయటపడింది. ఏ కారణం వల్ల ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ ఎత్తివేసి ఎన్నికలు ప్రకటించిందో ఇప్పటికీ ఆ కారణాలు పూర్తిగా విశ్లేషించలేదు. ఆమె ఎన్నికలు ప్రకటించినప్పుడు జయప్రకాశ్ నారాయణ్, అటల్‌బిహారీ వాజ్‌పాయ్, అరుణ్‌శౌరి కలిసి ప్రతిపక్షాలు ఏం చేయాలి అని చర్చించినప్పుడు అరుణ్‌శౌరి ఎన్నికలను బహిష్కరించాలి అని ప్రతిపాదిస్తూ... "నియంత ఎప్పుడూ తన విజయాన్ని గ్యారెంటీ చేసుకోకుండా ఎన్నికలకు వెళ్లరు" అని అంటే, "ప్రజలను మనం అంత తక్కువ అంచనా వేయకూడదు. సమాజం భయంలో ఉన్న మాట వాస్తవం. జనాన్ని మనం సమీకరించగలిగితే వ్యక్తులుగా భయపడుతున్న వాళ్లే సమిష్టిలో ధైర్యాన్ని కూడగట్టుకుంటారు. భయానికి మందు సమిష్టిలోనే ఉంది" అని జయప్రకాశ్ నారాయణ్ చెప్పారని అరుణ్‌శౌరి వ్యక్తిగత చర్చలో నాతో అన్నాడు. అటల్‌బిహారి వాజ్‌పాయ్ కూడా జేపీ వాదనతో అంగీకరించడంతో ఎన్నికలలో పాల్గొనాలనే నిర్ణయం తీసుకున్నామని అరుణ్‌శౌరి అన్నాడు.

ఎన్నికల రాజకీయ చరిత్రలో మనదేశంలో 1977లో మొదటిసారిగా ప్రజలు భయం నుంచి బయటపడి అధికార పార్టీనే కాక, వ్యక్తిగతంగా ఇందిరాగాంధీని కూడా ఓడించారు. అప్పటి వరకు బలమైన నాయకుడు లేదా నాయకత్వం కేంద్రంగా నడిచే రాజకీయాల స్థానంలో సమిష్టి నాయకత్వం అధికారంలోకి వచ్చింది. భావజాలపరంగా భిన్న భావజాలాలున్న కమ్యూనిస్టు పార్టీ, జార్జ్ ఫెర్నాండెజ్, జగ్జీవన్‌రాం, మొరార్జీ దేశాయ్, అటల్‌బిహారీ వాజ్‌పాయ్, అద్వాణీ... ఈ సమిష్టి నాయకత్వంలో భాగం. ఇంత వైవిధ్యమైన, వైరుధ్యమైన సంకీర్ణ ప్రభుత్వం ఎక్కువ కాలం నిలవలేకపోయింది. ఎన్నికలలో ప్రజలు అంత పెద్ద ఎత్తున మద్దతు ఇచ్చినా, అంత ప్రజాబలం ఉన్నా జనతా పార్టీ కూలిపోవడం వెనుక ఓట్ల రాజకీయాల కంటే భిన్న ప్రయోజనాల మధ్య వైరుధ్యాలు దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నదన్నది ఒక వాస్తవ అనుభవంలోకి వచ్చింది. ఇందిరాగాంధీ రెండవసారి గెలిచినప్పుడు ఆమె రాజకీయ పరిభాషలో చాలా మార్పు వచ్చింది. ప్రధానంగా ఆమె పేదల గురించి మాట్లాడడం చాలావరకు తగ్గించింది. భిన్న వర్గాల మధ్య వైరుధ్యాలు ఎక్కడికి దారితీస్తాయో అన్న అనుమానంతో 'దేశ సమగ్రత, సమైక్యత' అనే నినాదాన్ని ముందుకు తీసుకువచ్చింది. దీంతో బాటు తన సోషలిస్టు భావజాలం స్థానంలో పెట్టుబడిదారీ మార్గమే ఏకైక మార్గం అనే నిర్ణయానికి రావడం, ఆమె హఠాన్మరణంతో రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రి కావడంతో రాజ్యాంగంలోని సోషలిస్టు భావజాలం గురించి మాట్లాడడం దాదాపు రద్దైపోయింది. పెట్టుబడిదారీ పంథా నియో లిబరలిజం అవతారం తీసుకోవడంతో దానికుండే కొన్ని కనీస ప్రమాణాలు-- ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించడం, ధనప్రవాహం నిరోధించడం, రాజ్యాంగ సంస్థల స్వయంప్రతిపత్తిని కాపాడడం, విశ్వవిద్యాలయాలు సృజనాత్మక సంస్థలుగా పనిచేయడం-- లాంటివి కూడా పాటించలేదు. ఈ నేపథ్యంలోనే ఎన్నికల రాజకీయాల స్వభావమే మారిపోయింది. పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రజాస్వామ్యం అనే భావనను విస్తృతంగా ఉపయోగించి పెరుగుతున్న సంపదకు ఒక గౌరవాన్ని కలిగించే ప్రయత్నం చేస్తుంది. కొంతవరకు ప్రజల మద్దతును కూడగడుతుంది. నియో లిబరలిజానికి ఆ అవసరం కూడా లేకుండా పోయింది. రాజ్య స్వభావమే చాలా మార్పునకు గురయింది. సంపద జగన్నాథ రథచక్రాల లాగా ముందుకు పోతున్నది. ఇందిరాగాంధీ 1970లలో అప్పటి వైరుధ్యాల వల్ల రాజ్యాంగాన్ని తాత్కాలికంగా పక్కకు పెడితే, అప్పటి ప్రతిపక్షాలు పోరాడాయి. కాని కలిసి పనిచేయలేకపోయాయి. కనీసం జనతాపార్టీ కొంతకాలం అయినా అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు అప్పటి సంక్షోభం కంటే తీవ్రమైనదైనా ప్రతిపక్షాలు కలిసే ప్రయత్నమే ముందుకు సాగడం లేదు. కలిసి ఎన్నికలలో పోటీచేయడం సాధ్యమే కావడం లేదు. వీటిని కలపడానికి ఒక జయప్రకాశ్ నారాయణ్ వంటి నాయకుడెవ్వరూ లేరు. ఎన్నికలు సారంలోనే కాదు రూపంలో కూడా మారిపోయాయి. ఎన్నికలే ప్రజాస్వామ్యం కాదు. అవి ప్రజాస్వామ్యంలో ఒక భాగం. నిజమైన ప్రజాస్వామ్యం ప్రజాచైతన్య స్థాయిని బట్టి, నిరంతర జాగరూకతను బట్టి, సమస్యలకు సమిష్టిగా స్పందించే ఒక సజీవ పౌరసమాజం మీద ఆధారపడి ఉంటాయి. రాజ్యాంగాన్ని, ఎన్నికల వ్యవస్థని, ప్రజాస్వామ్యాన్ని ఒక మానవీయ సమసమాజ స్వప్నాన్ని కాపాడుకోవడం ఇప్పుడు చాలా అవసరం.

తితిదే ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.1.51 కోట్ల విరాళం

మొదటిపేజీ తరువాయి

తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టులకు భారీ విరాళం అందింది. రిలయన్స్ సంస్థ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్ గురువారం దేవస్థానానికి సంబంధించిన శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.1.51 కోట్ల విరాళం అందజేశారు. ఈ మేరకు ఆయన శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆలయ పేష్కార్ రామకృష్ణకు విరాళం డీడీని అందజేశారు.

చివరిగింజ వరకు కొంటాం

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. గురువారం కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీల విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కరిస్తోందని పేర్కొన్నారు. యాసంగిలో 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. బిహార్, పశ్చిమబెంగాల్ నుంచి ఎక్కువగా హమాలీలు తెలంగాణకు వస్తారని చెప్పుకొచ్చారు. ఇటీవలే పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు జరగడం వల్ల హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. కేవలం ధాన్యం తరలించడానికి లారీలు, డీసీఎంలు ఏర్పాటు చేయాలని అన్నిజిల్లాల కలెక్టర్‌లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు జారీచేశారు.

కెటిఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషన్ భేటీ

మొదటిపేజీ తరువాయి

తెలుగు రాష్ట్రాల్లో ఆస్ట్రేలియా పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సాంకేతిక రంగంలో పరస్పర సహకారం, విద్యారంగంలో నూతన భాగస్వామ్యాల గురించి ప్రస్తావించారు.

పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న కేటీఆర్‌తో ఈ అంశంలో అనేక అంశాలపై చర్చించారు. ఐటీ, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఇన్నోవేషన్ రంగాల్లో హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న అభివృద్ధిపై మాట్లాడారు. తెలంగాణ, ఆస్ట్రేలియా మధ్య సహకారం భవిష్యత్తులో స్థానిక యువతకు మరిన్ని అంతర్జాతీయ అవకాశాలను కల్పిస్తుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య ఉన్న దృఢమైన మైత్రిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే దిశగా తీసుకునే చర్యలపై చర్చించారు. ఆస్ట్రేలియా ప్రతినిధులతో జరిగిన ఈ భేటీపై సంతోషం వ్యక్తం చేశారు కేటీఆర్. ఈ భాగస్వామ్యం ఇరుదేశాల ఆర్థిక వ్యవస్థలకు, సాంస్కృతిక బంధాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకం

తొలిసారిగా భారీ డంపర్లను నడపనున్న మహిళా కార్మికులు

మహిళా శక్తికి ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆదేశంపై స్పందించిన సింగరేణి

వివిధ క్లిష్టతర బాధ్యతల నిర్వహణపై మహిళలకు అవకాశాలు

హెవీ మోటార్ వెహికిల్ శిక్షణను పూర్తి చేసిన 13 మంది మహిళా ఉద్యోగులు

మొదటిపేజీ తరువాయి

మహిళాభివృద్ధికి అధిక ప్రాధాన్యనిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థలో కూడా మహిళా శక్తికి తగు ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలని ఆదేశించడంతో సింగరేణి చరిత్రలో తొలిసారిగా భారీ డంపర్ల ఆపరేటర్లుగా కొందరు మహిళలకు కంపెనీ అవకాశం కల్పించేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశంపై సింగరేణి యాజమాన్యం మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి శ్రీకారం చుట్టింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు, ఓవర్ బర్డెన్ ను గని క్వారీ నుండి ఉపరితలానికి రవాణా చేయడానికి యాజమాన్యం 60 నుంచి 100 టన్నుల భారీ డంపర్లను వినియోగిస్తుంది. సింగరేణిలో గత 50 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటివరకు కేవలం మగ ఆపరేటర్లు మాత్రమే ఈ భారీ డంపర్ లను నడుపుతూ వస్తున్నారు. ఎందుకంటే ఈ డంపర్లను నడపడం కొంత కష్టంతో పాటు శారీరక దృఢత్వం, డ్రైవింగ్ నైపుణ్యం అవసరమై ఉంటాయి, పైగా మండే ఎండల్లోనూ, భారీ వర్షాలు, తీవ్రమైన చలి పరిస్థితులను తట్టుకొని మూడు షిఫ్టుల్లో కూడా డంపర్లు నడపాల్సి ఉంటుంది. ఇంత కష్టతరమైన పనిని పురుష ఆపరేటర్లు మాత్రమే నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే సింగరేణి సంస్థలో ఇటీవల మహిళా ఉద్యోగుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చింది. మహిళా శక్తిని సద్వినియోగం చేసుకోవాలని, వారి నైపుణ్యాలను, శక్తి సామర్థ్యాలను కూడా వినియోగించడానికి తగు ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ గనుల్లో డంపర్ ఆపరేటర్లుగా పని చేయడానికి ఆసక్తి గల మహిళా ఉద్యోగుల నుంచి దరఖాస్తులను కోరింది. మొదట దాదాపు 35 మంది వరకు ముందుకు వచ్చారు. అయితే భారీ డంపర్లను నడపడానికి వారికి అంతకుముందే సాధారణ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు భారీ వాహనాలను నడిపే లైసెన్స్ కూడా అవసరమై ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకున్న యాజమాన్యం సిరిసిల్లలో ఉన్న తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ (టైడ్స్)అనే సంస్థ ద్వారా ఆసక్తి గల మహిళలకు కంపెనీ ఖర్చులతో భారీ వాహనాలపై ఉచిత డ్రైవింగ్ శిక్షణను అందించింది. ÷క్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 13 మంది మహిళా ఉద్యోగులు తాము డంపర్ ఆపరేటర్లుగా పనిచేయటానికి సంసిద్ధంగా ఉన్నామని కంపెనీకి తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వీరందరికీ త్వరలో విడుదలయ్యే డంపర్ ఆపరేటర్ల నియామకల్లో అవకాశం కల్పించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో సింగరేణి సంస్థ కూడా ఆ దిశగా కీలక అడుగులు వేస్తోంది. పురుషులకు మాత్రమే పరిమితమైన కఠినమైన పనుల్లో మహిళలకు సైతం ప్రాధాన్యతనిస్తూ సింగరేణి సంస్థ తొలిసారిగా డంపర్ ఆపరేటర్లుగా మహిళలకు కూడా అవకాశం కల్పించటానికి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది, ఈ విధంగా అనతి కాలంలోనే సింగరేణి సంస్థలో భారీ డంపర్లపై మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో కనపడే అవకాశం ఉంది. సందర్భంగా కొందరు మహిళా ఆపరేటర్లు మాట్లాడుతూ, భారీ డంపర్లను నడపడం శారీరక కష్టం, నైపుణ్యంతో కూడుకున్న పని అని, తాము చేయగలమో లేదో అని కొంత భయపడినప్పటికీ,

మూడో దశ ఎస్ఐఆర్.. ఏపీ, తెలంగాణలో ఎప్పుడంటే..?

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: మూడో దశ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన జారీ చేసింది. ఏపీ, తెలంగాణతో పాటు 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ ప్రక్రియ నిర్వహించనుంది. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, అరుణాచల్ ప్రదేశ్, హరియాణా, ఝార్ఖండ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, ఒడిశా, పంజాబ్, సిక్కిం, ఉత్తరాఖండ్, త్రిపుర ఉన్నాయి. ఈ దశలో 3.94 లక్షల మందికిపైగా బూత్ స్థాయి అధికారులు.. 36.73 కోట్ల మంది ఓటర్ల వద్దకు వెళ్లనున్నారు. డిసెంబర్ 23న త్రిపురతో మూడో దశ ఎస్ఐఆర్ ప్రక్రియ ముగియనుంది. ఎస్ఐఆర్‌కు సహకరించాలని అన్ని రాజకీయ పార్టీలకు ఈసీ విజ్ఞప్తి చేసింది. ఏపీలో జూన్ 5 నుంచి 14 వరకు ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. అదే నెల 15 నుంచి జులై 14 వరకు సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరించనున్నారు. అనంతరం జులై 21న ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటిస్తారు. జులై 21 నుంచి ఆగస్టు 20 వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితా ప్రకటిస్తారు.

తెలంగాణలో జూన్ 15 నుంచి 24 వరకు సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటి సర్వే చేపడతారు. అనంతరం జులై 31న ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రకటించి.. అదే రోజు నుంచి సెప్టెబర్ 28 వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రకటించనున్నారు.

ఎన్నికల అనంతరం హింసపై విచారణ..

మొదటిపేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నల్ల కోటు ధరించి.. కలకత్తా హైకోర్టుకు వచ్చారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో చోటు చేసుకున్న హింసాత్మక ఘర్షణల కు సంబంధించిన కేసుపై ఆమె స్వయంగా వాదనలు వినిపించనున్నారు. తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత, న్యాయవాది అయిన కల్యాణ్ బందోపాధ్యాయ్ కుమారుడు శిర్షన్య ఈ పిటిషన్ దాఖలు చేశారు.

మమత నల్ల కోటు ధరిస్తూ.. కోర్టుకు వస్తున్న దృశ్యాలను తృణమూల్ కాంగ్రెస్ ఎక్స్‌లో పోస్టు చేసింది. ఇది ఆమె నిబద్ధతకు నిదర్శనంగా అభివర్ణించింది. 'బెంగాల్ ప్రజలకు అవసరమైన సమయంలో ఎప్పుడూ మమత వారికి అండగా నిలుస్తారు. సత్యం, న్యాయం, రాజ్యాంగ విలువల కోసం తన పోరాటానికి కట్టుబడి ఉంటారు. ద్వేషపూరిత రాజకీయాలకు అతీతంగా నిలుస్తారు. కరుణ, ధైర్యం, దృఢ విశ్వాసాన్ని ఆమె ప్రదర్శిస్తున్నారు. అన్యాయమైన సర్‌తో పాటు భాజపా అనాగరిక ప్రవర్తను ఆమె బలంగా వ్యతిరేకిస్తారు' అని ఆ పోస్టులో రాసుకొచ్చింది. కాగా.. ఎన్నికలకు ముందు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ విచారణలో భాగంగా దీదీ సుప్రీం కోర్టులో స్వయంగా వాదనలు వినిపించిన సంగతి

మెట్రోలో ప్రయాణించిన ఉబర్ సీఈఓ..

మొదటిపేజీ తరువాయి

మోదీ జాకెట్ ధరించి.. ఒక సాధారణ ప్రయాణికుడిలా ఖోస్రోషాహి మెట్రోలో ప్రయాణించారు. 'లక్షలాది మంది ప్రజలు తమ రోజువారీ విధులకు వెళ్లేందుకు ఈ మెట్రోను ఉపయోగిస్తున్నారు' అని ఆయన అన్నారు. ఉబర్ యాప్ ద్వారా మెట్రో టికెట్ బుక్ చేసుకుని తన ప్రయాణాన్ని పూర్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రయాణం ఎంతో సాఫీగా, సమర్థవంతంగా సాగిందన్నారు. సాధారణ ప్రజలకు ఇది అందుబాటు ధరలో ఉందని, నమ్మదగినదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఉబర్ కేవలం కార్ రైడ్‌లకే పరిమితం కాదన్నారు. ద్విచక్ర వాహనాలు, ఆటో, బస్సులు, మెట్రో వ్యవస్థలతో సహా అన్ని రవాణా మార్గాలను ఒకే ప్లాట్‌ఫామ్ పైకి తీసుకురావడమే తమ కంపెనీ లక్ష్యమన్నారు. భారత్‌లోని ప్రజా రవాణా వ్యవస్థలతో ఉబర్ తన భాగస్వామ్యాన్ని పెంచుకుంటుందన్నారు. దేశవ్యాప్తంగా తమ యాప్ ద్వారా కోటికి పైగా మెట్రో రైడ్‌లు బుక్ అయ్యాయన్నారు.

అమరావతి: జడ్ కేటగిరి భద్రతలో ఉన్న మంత్రి నారా లోకేశ్ (ఛీఖీఖీ ౫శీఎవంష్ట్ర) తన వాహనశ్రేణిని కుదించుకోవాలని నిర్ణయించారు. కాన్వాయ్‌ని సగానికి కుదించాలని భద్రతా సిబ్బందికి ఆదేశాలిచ్చారు. దీంతో లోకేశ్ కాన్వాయ్ రెండు వాహనాలకే పరిమితం కానుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భద్రతలో ఉన్న లోకేశ్‌కు నిబంధనల ప్రకారం తగినన్ని వాహనాలు ఉండాలి. అయినా, తన కాన్వాయ్‌ని తగ్గించాలని ఆదేశించారు.

వాహనశ్రేణి కుదించుకోవాలని

మొదటిపేజీ తరువాయి

ఒక్కో వాహనంలోనే వచ్చిన మంత్రులు

సీఎం క్యాంపు కార్యాలయంలో లోకేశ్‌తో అల్పాహార విందుకు పలువురు మంత్రులు హాజరయ్యారు. మంత్రి నిమ్మల రామానాయుడు ఎస్కార్ట్ వాహనం కూడా లేకుండానే అక్కడి వచ్చారు. మంత్రులు అనిత, సంధ్యారాణి, సవిత, కొల్లు రవీంద్ర, పార్థసారథి, మండిపల్లి, డీఎస్‌బీవీ స్వామి, పయ్యావుల కేశవ్ తదితరులు ఎస్కార్ట్ కాకుండా ఒక్కో వాహనంలోనే చేరుకున్నారు.

పెళ్లిదండలతోనే నవ వధువు మృతి..

మొదటిపేజీ తరువాయి

విశాఖపట్నం: పెళ్లి సందడితో కళకళలాడిన ఆ కుటుంబాల్లో ఒక్కసారిగా తీవ్ర విషాదం నెలకొంది. విశాఖలోని అగనంపూడి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నవ వధువు మృతిచెందింది.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అగనంపూడి ప్రాంతానికి చెందిన నరసింగరావుకు వాడచీపురుపల్లికి చెందిన రామేశ్వరితో బుధవారం రాత్రి వివాహమైంది. వాడచీపురుపల్లిలోని వధువు ఇంట్లో పెళ్లి జరిగింది. గురువారం మధ్యాహ్నం వరుడి ఇంటికి నూతన దంపతులు బయల్దేరారు. ఈ క్రమంలో అగనంపూడి సమీపంలో కారు అదుపుతప్పి స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వధువు రామేశ్వరి మృతిచెందగా.. వరుడు నరసింగరావుతో పాటు మరో ముగ్గురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పెళ్లిదండలతో ఉండగానే వధువు మృతిచెందడం స్థానికులను కలచివేసింది. ఈ ప్రమాదం ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.

గోండ్రియాల గ్రామంలో బడిబాట కార్యక్రమం

సూర్యాపేట జిల్లా మే 14 (విజన్ ప్రభ)

అనంతగిరి మండల పరిధిలోని గొంద్రియాల ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాలల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొంద్రియాల గ్రామ సర్పంచ్ కలకొండ లచ్చయ్య ఉప సర్పంచ్ బండ్ల రమేష్ , వార్డు సభ్యులు గొట్టిముక్కల బాబురావు , జెల్లా లక్ష్మీనారాయణ ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయులు సుధాకర్ మరియు ఉన్నత పాఠశాల , ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఏఏపిసి చైర్మన్లు గొట్టముక్కల లత మరియు నాగలక్ష్మి పాల్గొన్నారు . తదుపరి జరిగిన పిటిఎం సమావేశంలో అనంతగిరి మండల విద్యాశాఖ అధికారి తల్లాడ శ్రీనివాసరావు అధ్యక్షత వహించినారు ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయుటకు ప్రజా ప్రతినిధులు , తల్లిదండ్రులు సహకరించాలని కోరినారు సర్పంచ్ లచ్చయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సౌకర్యాలను ఉపయోగించుకొని తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయాలని ఈ సందర్భంగా కోరినారు

ఈ నెల 18 వ తేదీన తెల్లబల్లి లో అంభేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

సూర్యాపేట జిల్లా మే 14 (విజన్ ప్రభ)

:నడిగూడెం: రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశా జీవి ప్రపంచ మేధావి డా, "బి ఆర్ అంబేద్కర్ విగ్రావిష్కరణ కార్యక్రమం 2026/05/18 న నడిగూడెం మండల పరిధిలోని తెల్లబల్లి గ్రామంలో విగ్రహ ఆవిష్కరణ జరుగుతుంది. మేదావుల ఉపన్యాసాలు పుష్పాశీజలి కార్యక్రమం తదనంతరం దూరాప్రాంతాల వారికీ అన్నదానం నిర్వహించడంజరుగుతుంది.కావున ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల ప్రజలు మరియు అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలి అని స్థానిక గ్రామ అంబేద్కర్ యూత్ సభ్యులు తెలియచేశారు.

"గ్రేహౌండ్స్" ఆపరేషన్స్ పై డిజిపి సివి ఆనంద్ సమీక్ష

రాష్ట్ర పోలీస్ శాఖలో ప్రధానమైన గ్రేహౌండ్స్ కార్యకలాపాలపై డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సివి ఆనంద్ గురువారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్‌లోని గ్రేహౌండ్స్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన డిజిపి గ్రేహౌండ్స్ నిర్వహిస్తున్న వివిధ ఆపరేషన్లు మరియు పరిపాలనాపరమైన అంశాలను పరిశీలించారు. మావోయిస్టు వ్యతిరేక పోరాటంలో గ్రేహౌండ్స్ ప్రదర్శిస్తున్న తీరును, వారికి అప్పగించిన ఇతర బాధ్యతల నిర్వహణను ఈ సందర్భంగా డిజిపి కి అధికారులు వివరించారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా సిబ్బందికి అందిస్తున్న శిక్షణా ప్రమాణాలు, పాఠ్యాంశాలు మరియు మాడ్యూల్స్‌లో నిరంతరం ఆధునీకరణ ఉండాలని డీజీపీ స్పష్టం చేశారు. కార్యకలాపాల సామర్థ్యాన్ని మరింత పెంపొందించుకోవాలని, ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు వీలుగా అత్యున్నత స్థాయి పోరాట పటిమను చాటాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సిబ్బందికి క్రమం తప్పకుండా ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించాలని, కఠినమైన శిక్షణ ద్వారా బలగాలను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని ఆయన ఉద్ఘాటించారు.రాష్ట్రంలో మావోయిస్టు కార్యకలాపాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో గ్రేహౌండ్స్ బలాన్ని తగ్గించే అంశంపై కూడా డిజిపి సుదీర్ఘంగా చర్చించారు. గ్రేహౌండ్స్‌కు సంబంధించి 708 సరెండర్డ్ పోస్టుల ప్రతిపాదన ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉందని అధికారులకు వివరించారు. దీనికి సంబంధించి ప్రభుత్వం నుంచి తగిన ఉత్తర్వులు అందిన తర్వాతే సిబ్బందిని తిరిగి మాతృ విభాగాలకు పంపే ప్రక్రియను చేపడతామని ఆయన స్పష్టం చేశారు. గ్రేహౌండ్స్ సిబ్బంది కనబరుస్తున్న అంకితభావం, వృత్తి నైపుణ్యాన్ని ఈ సందర్భంగా డిజిపి ప్రత్యేకంగా అభినందించారు. దేశంలోనే అత్యుత్తమ మావోయిస్టు వ్యతిరేక దళాల్లో ఒకటిగా గ్రేహౌండ్స్‌కు ఉన్న పేరును కాపాడాలని, క్రమశిక్షణ మరియు ముందస్తు సన్నద్ధతతో తమ ప్రత్యేకతను చాటుకోవాలని డిజిపి శ్రీ సివి ఆనంద సూచించారు. డిజి, ఆపరేషన్స్ (గ్రేహౌండ్స్ ఉ ఆక్టోపస్) డాక్టర్,అనిల్ కుమార్, గ్రూప్ కమాండర్ రాఘవేందర్ రెడ్డి, గ్రేహౌండ్స్ అధికారులు సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

దివంగత సుభాష్ ఏఎస్ఐ కుటుంబానికి సహోద్యోగులు ఆర్థిక సాయం

తమతో కలిసి పనిచేసిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా 1993 బ్యాచ్ కానిస్టేబుల్ ఆర్ సుభాష్ అనారోగ్య కారణాలతో గత మార్చి నెలలో చనిపోయారు. వారి కుటుంబానికి ఆర్థికంగా అండగా, మానవత దృక్పథం తోటి సహ ఉద్యోగులు రెండు లక్షల 62000 చెక్కును ఈరోజు మల్కాజ్గిరి సిపి కార్యాలయంలో సిపి శ్రీమతి బి. సుమతి, ఐపీఎస్., గారి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపి గారు 1993 బ్యాచ్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్యాచ్మెట్స్ నాగభూషణం, రామకృష్ణ గౌడ్, శ్యాంసుందర్, సుధాకర్, రవుఫ్ ఖాన్, భద్రారెడ్డి పాల్గొన్నారు

మల్కాజ్ గిరి పోలీస్ కమీషనర్ ను సత్కరించిన జాగృతి అభ్యుదయ సంఘం

మల్కాజ్ గిరి పోలీస్ కమీషనరేట్ కు నియమితులైన మొదటి మహిళా కమీషనర్ శ్రీమతి బి.సుమతి ఐపీఎస్ బాధ్యతలు చేపట్టిన వెంటనే అర్ధరాత్రి దిల్ సుఖ్ నగర్ ప్రాంతంలో సాధారణ మహిళ వస్త్ర ధారణతో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ కారణంగా ఆడవాళ్ళను వేధించే 40మంది పోకిరీలను పట్టుకుని కౌన్సెలింగ్ ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందే. సహజంగా సినిమాల్లో మాత్రమే చూసే ఈ డ్రైవ్ నిజ జీవితంలో జరగడం రాత్రి సమయంలో బిక్కు మంటూ అభద్రతా భావంతో విధులు నిర్వహించే మహిళల్లో ఆత్మ స్థైర్యాన్ని పెంచుతుందని, ఆడపిల్లల తల్లిదండ్రులకు ఈ డ్రైవ్ పెద్ద భరోసానిస్తుందని భావిస్తూ ప్రజల తరపున నేడు జాగృతి అభ్యుదయ సంఘం టీం మల్కాజ్ గిరి లోని జూ కార్యాలయంలో జూ సుమతిని కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సుమతి మాట్లాడుతూ ఈ స్పెషల్ డ్రైవ్ ఒక్కరోజుతో ఆగిపోయేది కాదని, తన పరిధిలోని అనుమానిత ప్రాంతాలలో తరచూ ఇలాంటి డ్రైవ్ లు కొనసాగిస్తామని, తన కమీషనరేట్ పరిధిలోని ప్రతి కుటుంబం క్షణ క్షణం భయపడే పరిస్థితి లేకుండా భరోసాతో సంతోషకర జీవితాన్ని గడిపేవిధంగా టెక్నాలజీ ఆధారిత "సురక్షా" లింక్ ను క్రియేట్ చేసి డేటా సేకరిస్తామని, ఆ లింక్ ఆధారంగా ఎక్కడ ఏ సంఘటన జరిగినా క్షణాల్లో ఆ సమాచారం డిపార్ట్మెంట్ కు చేరుతుందని, ఆలస్యం కాకుండా స్పందించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. నిషేదిత డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతామని, డ్రగ్స్ విస్తరించకుండా అడ్డుకట్ట వేసేందుకు స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ముందుకు రావాలని, డ్రగ్స్ అమ్మకందారుల సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు. జూని కలిసిన వారిలో భావన శ్రీనివాస్, శ్రీరంగనాథ్, కె.వి.రమణయ్య, వేమారెడ్డిలు ఉన్నారు.

బండి భగీరథ్ కు నేర చరిత్ర ఉంది

●బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ .ఎస్ ప్రవీణ్ కుమార్

ఇంతమంది పోరాటం చెయ్యకుంటే పోక్సో కేసు బయటకు రాకపోతుండే అని చట్టానికి వ్యతిరేకంగా బండి భగీరథ్ మామకు పోలీసులు నోటీసులు ఇచ్చార ని బండి భగీరథ్ కు నేర చరిత్ర ఉంది, ఆ విషయం పోలీసులకు తెలుసని అన్నారు తెలంగాణ మహిళ లోకానికి బండి భగీరథ్ తో ప్రమాదం పొంచి ఉంది.బండి భగీరథ్ పై నమోదు అయిన పోక్సో కేసు పై పోలీసులు మీడియా సమావేశం ఎందుకు పెట్టలేద ని బండి భగీరథ్ ను రక్షించాలనే ఆలోచన రేవంత్ రెడ్డికి ఉన్నట్లు కనిపిస్తుందిసీతక్క మీడియా సమావేశం ఏర్పాటు చేసి బండి భగీరథ్ గురించి మహిళ లోకానికి తెలియజేయాలని డిమాండ్ చేశారు బాధితురాలు తల్లి నాతో మాట్లాడి ఆవేదనతో కొన్ని విషయాలు చెప్పుకుంద ని రీతురాజ్ ఐపీఎస్ అధికారికి ధన్యవాదాలు, ఆమె కేసును వేగవంతం చేస్తుందని బాధితురాలి వ్యక్తిత్వాన్ని అడుగడుగున నాశనం చెయ్యాలని చూస్తున్నార ని ఆమె పై సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్నార ని మండిపడ్డారు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రితో బాధితురాలు తల్లి కొట్లాట చేస్తాను అని నాతో చెప్పిందని బాధితురాలి ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ నాశనం చేస్తున్నారు అని బాధితురాలు తల్లి ఆవేదన చెందుతుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక అమ్మాయి ఉంది ఆ బాధ ఎలా ఉంటుందో ఆయనకు తెలుస్తుందని సీతక్క, కొండ సురేఖ ణ+ా తో మాట్లాడి బాధితురాల ఫోటోలను సోషల్ మీడియా నుంచి వెంటనే తీసివేసేలా చర్యలు తీసుకోవాలని ప్రధానిమంత్రి మోడీ బందోబస్తు ఉండడంతో కేసు విచారణ చెయ్యలేక పొయ్యాయి అని ణ+ా చెప్పేలోపే బండి భగీరథ్ పారిపోయార ని అన్నారు నిందితుడి తండ్రితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీటింగ్ లో పాల్గొన్న తరువాత కేసు గురించి ఇంకేం విచారణ ఉంటుందని బిజెపి నాయకులు బాధిత మహిళను మేజరా, మైనరా చర్చ చెయ్యడం బాధాకరం.అని కల్వకుంట్ల కవిత పార్టీ పెట్టుకున్నప్పుడు తెలంగాణకు అమ్మలా ఉంటానని చెప్పి మర మనిషిగా ఉంటున్నార ని విమర్శించారు తెలంగాణ అమ్మలా ఉండాలని అనుకుంటున్న కవిత , బాధితురాల అమ్మ బాధ ఒకసారి చూడాల ని రేవంత్ రెడ్డి, బిజెపి స్ట్రిక్ట్ కవిత చదవి మర మనిషిలా ఉంటున్నార ని ఒక సీనియర్ పోలీస్ అధికారి సలహా వల్లే బండి భగీరథ్ కరీంనగర్ లో భాదితురాలు పై కేసు పెట్టాడ ని యూనివర్సిటీలో బండి భగీరథ్ ఇష్యూ అయినప్పుడే తన తండ్రి భగీరథ్ ను బయటకు పంపించుకోవాల ని పేర్కొన్నారు

బండి సంజయ్ కొడుకు పెంపకంలో తేడా ఉంది పిల్లలు అందరు ఒకటే పెంపకంలో లోపం ఉన్నప్పుడే ఇలాంటివి జరుగుతాయ ని బండి సంజయ్ ను కలవాలి అంటే ముందు బండి భగీరథ్ ను కలవాలి అని కరీంనగర్ ప్రజలే అంటున్నార ని బండి భగీరథ్ కరీంనగర్ లో భాదితురాలు పై పెట్టిన కేసులో సెక్షన్ ఒకలా ఉన్నాయ ని బండి భగీరథ్ పై బాధితురాలు పెట్టిన కేసులో సెక్షన్ 6 , 8 పెట్టకుండా పోలీసులు నిర్లక్ష్యం చేశార ని బాధితురాలు పై సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్న వారి పై చర్యలు తీసుకోవాల ని రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ ప్రజలకు రక్షణ లేద ని రిటైర్డ్ డీజీ ర్యాంక్ పోలీస్ అధికారి భార్యను పట్టపగలే నేపాల్ గ్యాంగ్ హత్య చేసింద ని తెలిపారు బండి సంజయ్ ను ఇబ్బంది పెట్టిన వారిని ఏ ఒక్క వ్యక్తి వదిలి పెట్టను అని అంటున్నాడ ని సీతమ్మ తల్లి కోసం ఆంజనేయుడు లంకను దహనం చేశాడ ని ఆంజనేయుడు పేరు తీసే అర్హత బండి సంజయ్ కు లేద ని బండి సంజయ్ ఎవరిని బయపెట్టిస్తున్నాడు , బాధితురాలను బెదిరిస్తున్నారా, మమ్మల్ని బెదిరిస్తున్నారా. బండి సంజయ్ వ్యాఖ్యలతో బాధితురాలు తల్లి భయపడుతుంద ని అన్నారు దేశం కోసం ధర్మం కోసం పోక్సో కేసుల్లో అత్యధికంగా బిజెపి నేతల పైనే ఎక్కువ.బాధితురాలకు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేస్తున్నామని బీ ఆర్ ఎస్ నేతలు బొమ్మెర రామమూర్తి ,ఫయాజ్ తదితరులు ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు

సదాశివపేట మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

బొబ్బిలిగామ గ్రామం లోని పిన్నకుంట చెరువు కట్ట వెడల్పు పనులను ప్రారంభించిన నిర్మల జగ్గారెడ్డి

సదాశివపేట మండలం బొబ్బిలిగామా, ఆత్మకూరు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. బొబ్బిలి గామ గ్రామంలో 7.5 లక్షలతో చేపడుతున్న పిన్నకుంట చెరువు కట్ట వెడల్పు పనులను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం బొబ్బిలి గామ, ఆత్మకూరు గ్రామం లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సిద్దన్న, మండల పార్టీ అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మెన్ రత్నాకర్ రెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మెన్ కోల్కుర్ మాణిక్ రెడ్డి, బొబ్బిలిగామ మాజీ సర్పంచ్ గోపాల్, సేవాదళ్ చైర్మెన్ సందీప్ కులకర్ణి, ఏటిగడ్డ సంఘం మాజీ చైర్మెన్ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి ఎమ్మెల్యేని కలిసిన టీఎన్జీఓ నూతన కార్యవర్గం...

టీఎన్జీఓ పెద్దపల్లి జిల్లా అన్ని యూనిట్ల ఎన్నికలు జిల్లా ఎన్నికలు జరిగి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వరుసగా నాలుగవ సారి టీఎన్జీఓ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొంకూరి శంకర్ మొదటి సారిగా కార్యదర్శిగా ఎన్నికైన అయిరెడ్డి సందీప్ రెడ్డి వారి నూతన కార్యవర్గంతో సహా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు మన పెద్దపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయరమణా రావు గారిని గురువారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించి, పుష్పగుచ్ఛం, ఫలాల బుట్టను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు అనితతో పాటు, స్వప్న, సౌమ్య, శిల్ప, స్వప్న, భాగ్యమ్మ, అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్, రమేష్, మహేందర్ రెడ్డి, రాజశేఖర్, నిశాంత్, రాజిరెడ్డి, శివ, రామచంద్రం, ప్రచేతన్ లు పాల్గొన్నారు.

కలెక్టర్ ని కలిసిన టీఎన్జీఓ నూతన కార్యవర్గం...

టీఎన్జీఓ సంఘం, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొంకూరి శంకర్ వారి కార్యదర్శిగా అయిరెడ్డి సందీప్ రెడ్డి వారి నూతన కార్యవర్గంతో సహా గురువారం రోజున జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ శ్రీ కోయ శ్రీహర్ష గారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వరుసగా నాలుగవ సారి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొంకూరి శంకర్ గారిని ప్రత్యేకంగా అభినందించి, వారి కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి తో సహా వారి కార్యవర్గాన్ని పరిచయం చేసుకొని వారికి శు భాకాంక్షలు తెలియజేసి, పలు సమస్యలపై సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు అనితతో స్వప్న, సౌమ్య, శిల్ప, శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, ప్రేమ్ సాగర్, ప్రవీణ్, ప్రకాష్ లు పాల్గొన్నారు. తదుపరి జిల్లా పరిపాలన అధికారి శ్రీ ప్రకాష్ గారిని కలిసి సన్మానించి, వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాలిక (పీపీ-పీపీ) కార్యక్రమంలో భాగంగా, ఈ కార్యక్రమం 10వ వారానికి చేరుకుని, 70 రోజులను పూర్తి చేసుకుంది.

నీటి సంరక్షణను సుస్థిర భూగర్భ జల నిర్వహణను ప్రోత్సహించేందుకు, "పాఠశాలలు సంస్థలలో వర్షపు నీటి సేకరణ (=ఔన) గుంతల" ఏర్పాటుపై నేటి సమావేశం దృష్టి సారించింది. ఈ డ్రైవ్‌లో భాగంగా, జీహెచ్ఎంసీ పరిధిలోని వివిధ పాఠశాలలు మరియు సంస్థలలో సుమారు 5 వర్షపు నీటి సేకరణ నిర్మాణాలను ఏర్పాటు చేశారు. నీటి కొరతను ఎదుర్కోవడానికి వర్షపు నీటిని సంరక్షించడం మరియు పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబించడం యొక్క ప్రాముఖ్యతపై ఈ కార్యక్రమం విద్యార్థులు, సిబ్బంది మరియు స్థానిక సమాజాలలో అవగాహన కల్పించింది. మెట్టుగూడ సర్కిల్ వద్ద, జీహెచ్ఎంసీ ప్రభుత్వ పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాలలో ఒక ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించి, భూగర్భ జలాల పునరుజ్జీవనం మరియు పట్టణ నీటి ప్రవాహాన్ని తగ్గించడం వంటి వర్షపు నీటి సేకరణ (=ఔన) వ్యవస్థల యొక్క దీర్ఘకాలిక పర్యావరణ ప్రయోజనాలను వివరించింది. ఈ కార్యక్రమానికి విద్యాసంస్థలు, పారిశుధ్య సిబ్బంది మరియు స్థానిక నివాసితుల నుండి ప్రోత్సాహకరమైన మద్దతు లభించింది. పర్యావరణ సుస్థిరత పట్ల తమ నిబద్ధతను జీహెచ్ఎంసీ పునరుద్ఘాటించింది. మరింత పచ్చని, జల భద్రత కలిగిన జీహెచ్ఎంసీ కోసం వర్షపు నీటి సంరక్షణ చర్యలలో చురుకుగా పాల్గొనాలని అన్ని

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్

పి ఎం జె జ్యువెలరీ షాప్ దోపిడీ కేసులో కరుడుకట్టిన అంతర్ రాష్ట్ర దోపిడీ ముఠాను అరెస్ట్

క్రైమ్ నెంబర్ 245/2026 ఖ/ సెక్షన్ 310(2), 311, 109 బి ఎన్ ఎస్ సెక్షన్.25(1)(ఖ), 27 ఇండియన్ ఆర్మ్స్ యాక్తోప్స్ పోలీస్ కరీంనగర్-2 టౌన్ఈ ఘటన 03-05-2026 రోజున కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని కరీంనగర్ 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పిఎంజె జ్యువెలరీ షాపులో జరిగింది. ఈ దోపిడీలో 161.4 తులాల బంగారు ఆభరణాలు 112 క్యారెట్ల వజ్రాభరణాలు కలిపి మొత్తం రూ.82,02,000 విలువైన ఆభరణాలు దోచుకెళ్లబడింది. ఈ ఘటనలో నలుగురు స్టాఫ్ గాయపడ్డారు.ఈ ఆపరేషన్‌ను ప్రస్తుతం బీహార్ జైలులో ఉన్న అంతర్రాష్ట్ర గ్యాంగ్ హ్యాండ్లర్ మరియు ది గోల్డెన్ థీఫ్ గా పేరొందిన సుభోద్ సింగ్ ప్రణాళికా బద్ధంగా నిర్వహించాడు.ప్రధాన నిందితుడు రఘునాథ్ కర్మాకర్ ఏ జగీరా సింగ్‌ను 13-05-2026న సాయంత్రం 4:00 గంటల సమయంలో వెలిచాల ఎక్స్ రోడ్ వద్ద అరెస్ట్ చేశారు.మరో ఇద్దరు నిందితులు రవీష్ కుమార్ ఏ ప్రద్యుమన్ మరియు మెహతాబ్ ఖాన్‌లను బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అదుపులోకి తీసుకుని ట్రాన్సిట్ వారెంట్‌పై తీసుకువచ్చారు.రఘునాథ్ కర్మాకర్ విచారణలో బీహార్ మరియు బెంగాల్ కేంద్రంగా పనిచేస్తున్న అంతర్రాష్ట్ర దోపిడీ ముఠా గురించి కీలక సమాచారం బయటపడింది. ఈ ముఠా బీహార్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో జ్యువెలరీ షాపులు మరియు బ్యాంకులను లక్ష్యంగా చేసుకుని దోపిడీలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.ది గోల్డెన్ థీఫ్ గా పేరొందిన సుభోద్ సింగ్ నాయకత్వంలో ఈ గ్యాంగ్ ఏర్పడినట్లు విచారణలో తేలింది. ఈ ముఠా ముందస్తుగా రేక్కీ నిర్వహించడం, నేరము చేసిన తరువాత తప్పించుకునే మార్గాలను గుర్తించడం, నకిలీ ఆధార్ కార్డులు, నకిలీ బైక్ నంబర్ ప్లేట్లు ఉపయోగించడం, తప్పుడు పేర్లతో లాడ్జ్‌లలో ఉండడం, ఆధునిక సాంకేతికత వినియోగించడం వంటి

మార్కెట్ మిరర్

మార్కెట్లు • విశ్లేషణ • పెట్టుబడులు

మార్కెట్ విశ్లేషణ
గ్లోబల్ సంకేతాలతో భారత మార్కెట్‌కి సానుకూల వాతావరణం

నిఫ్టీ దిశ
24,700 వద్ద కీలక నిరోధం.. పైకి వెళ్లుందా?

రంగాల వారీగా
బ్యాంకింగ్, ఆటో, మెటల్స్ పేజ్‌లో కొనుగోళ్లు

గ్లోబల్ మార్కెట్లు
అమెరికా మార్కెట్లు లాభాల్లో ముగింపు.. ఏషియా మిశ్రమంగా

షేర్ మార్కెట్ అప్‌డేట్

భారత మార్కెట్లు లాభాల్లో ముగింపు

సెన్సెక్స్ 81,330, నిఫ్టీ 24,674 వద్ద క్లోజ్

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస కొనుగోళ్లతో లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు, రూపాయి బలపడటం, మరియు విదేశీ పెట్టుబడులు ప్రవాహం మార్కెట్లకు ఊతమిచ్చాయి. బ్యాంకింగ్, ఆటో, మెటల్ పేజ్‌లో కొనుగోళ్లు కనిపించాయి.

మార్కెట్ ముగింపు (13 మే 2025)

SENSEX	81,330.56	+1,186.18 (+1.48%) ▲
NIFTY 50	24,674.70	+273.90 (+1.12%) ▲

అత్యధిక లాభం	టాప్ లూజర్	మార్కెట్ బ్రెడత్
TATA MOTORS +4.35% ▲	INDUSIND BANK -1.73% ▼	ఎదగినవి 1,623 / తగ్గినవి 1,184 / మారనివి 1,184

లాభాల బాటలో సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం పాజిటివ్ నోట్‌లో ముగిశాయి. విదేశీ నిధుల, స్వల్పకాల వాతావరణం, కొనుగోళ్ల పెరుగుదల, ఆర్థిక, ఆటో, మెటల్ రంగాల డిమాండ్ పెరగడంతో సూచీలు లాభాల్లోకి దూసుకెళ్లాయి.

ఉదయం స్వల్ప నష్టాలలో మొదలైన మార్కెట్లు, మధ్యాహ్నానికి కొనుగోలు ఉత్సాహంతో లాభాల్లో ముగియడంగా పెరిగాయి.

సెక్టార్ వారీగా పనితీరు

ఆర్థిక సేవలు	+2.15%	▲
ఆటో	+1.89%	▲
మెటల్స్	+1.78%	▲
ఐటీ	+1.32%	▲
ఫార్మా	+0.91%	▲
ఎనర్జీ	+0.64%	▲
ఎఫ్ఎమ్‌సీజీ	-0.18%	▼

టాప్ గెయినర్స్ (లాభాల్లో టాప్ 5)

TATA MOTORS	+4.35%
BAJAJ FINANCE	+3.21%
HDFC BANK	+2.78%
ICICI BANK	+2.45%
RELIANCE INDUSTRIES	+2.32%

టాప్ లూజర్స్ (నష్టాల్లో టాప్ 5)

INDUSIND BANK	-1.73%
HINDALCO	-1.25%
BRITANNIA	-0.98%
NESTLE INDIA	-0.74%
ASIAN PAINTS	-0.56%

గ్లోబల్ మార్కెట్లు

DOW JONES (USA)	42,410.10	+1.16% ▲
NASDAQ (USA)	18,708.34	+1.35% ▲
FTSE (UK)	8,602.13	+0.21% ▲
NIKKEI (JAPAN)	38,128.17	-0.37% ▼

మార్కెట్ హైలైట్స్

- రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ ధర బలంగా నిలిచింది.
- బ్యాంకింగ్ ఫేజ్‌లో కొనుగోళ్లు జోరు.
- ముడి చమురు ధరలు పడిపోవడంతో ఎనర్జీ షేర్లు స్థిరంగా కదిలాయి.
- విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (FIIలు) ₹1,852 కోట్ల విలువైన నికర కొనుగోళ్లు చేశారు.
- దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు (DIIలు) కూడా కొనుగోళ్లు కొనసాగించారు.

నిపుణుల అభిప్రాయం

"మార్కెట్లలో ప్రస్తుతం పాజిటివ్ ట్రెండ్ కొనసాగుతోంది. బ్యాంకింగ్, ఆటో, ఐటీ రంగాలు ముందుకుపరిగేలా నిలిచాయి. రాజకీయ పరిణామాలు, క్రూడ్ ఆయిల్ సంకేతాలను గమనించడం అవసరం."
– సీనియర్ మార్కెట్ విశ్లేషకుడు

పెట్టుబడిదారులకు సూచనలు

- దీర్ఘకాలిక దృష్టితో పెట్టుబడులు పెట్టండి
- రిస్క్‌ను అంచనా వేసి నిర్ణయాలు తీసుకోండి
- పోర్ట్‌ఫోలియోను వైవిధ్యంగా ఉంచండి
- మార్కెట్ పరిణామాలను నిరంతరం గమనించండి

గమనిక: ఇది విద్యాపరమైన సమాచారం మాత్రమే. పెట్టుబడులు పెట్టే ముందు మీ ఆర్థిక సలహాదారుని సంప్రదించండి.